విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అభివృద్ధికి ఆమడదూరంలో తూర్పుగోదావరి జిల్లా

విశాలాంధ్ర-రాజమండ్రి : పరిపాలన సౌలభ్యం ,జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యంతో జిల్లాల విభజన జరిగిందని, జిల్లాలు విడిపోయిన తరువాత అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి వల్ల తూర్పు జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు. విజయ వాడలో జరిగిన సీపీఐ రాష్ట్ర సమితి సమావేశంలో మధు జిల్లా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు తదితర అంశాలు రాష్ట్ర పార్టీకి వివరించారు. రాజమండ్రిలో కార్మిక వర్గం ఎక్కువగా వుందని ముఖ్యంగా రాజమండ్రి జట్లు లేబర్ యూనియన్ చోదకశక్తిగా వుందని 50 వార్డులలో కమ్యూనిస్ట్ బీజాలు వున్నాయని రాష్ట్ర పార్టీ అవకాశం ఇస్తే వచ్చే ఎన్నికల్లో సీపీఐ రాజమండ్రి లో పోటీ చేస్తామని మధు రామకృష్ణకు వివరించారు. బాగున్న రోడ్ల మీద మళ్లీ రోడ్లు వేసి కమీషన్ ల కోసం ప్రజా ప్రతినిధులు కక్కుర్తి పడ్డారని అన్నారు. రానున్న కాలంలో ప్రజాసమస్యలు , కరెంట్ చార్జీలు , కరువు అంశాలపై పోరాడతామని మధు తెలిపారు . విశాలాంధ్ర చందాలు చేర్పించిన రాజమండ్రి జట్లు లేబర్ యూనియన్ వారికి మధు అభినందనలు తెలిపారు.

ఈ పంట నమోదు రేపటితో ఆఖరు

విశాలాంధ్ర-గోకవరం: రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఈ పంటపై సామాజిక తనిఖీ గ్రామ సభలో ఈ పంట నమోదైన రైతుల తుది జాబితా ఈనెల 26 నుంచి 29వతేదీ వరకు అన్ని ఆర్బికెల్లో ప్రదర్శించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించి రైతుల పేర్లు వారి పంట వివరాలు చదివి వినిపించారు. ఏమైనా అక్షేపణలు ఉన్నట్లైతే రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బందితో గ్రీవెన్స్ పెట్టుకుని సరి చేసుకోవచ్చు. ఈ అవకాశం రేపటి వరకు ఉంది అని మండల వ్యవసాయ అధికారిణి పి.రాజేశ్వరి తెలియజేశారు.

అమలాపురంలో ఓపెన్ హౌస్

విశాలాంధ్ర - అమలాపురం : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమలాపురం డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే విధంగా పలు అంశాలను పిల్లలకు వివరించామన్నారు. తుపాకీ ఉపయోగించే తీరు, బుల్లెట్స్ ఉపయోగం, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీమ్ పని తీరు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు తదితర విషయాలు తెలిపామన్నారు. అమలాపురం సివి రామన్, విద్యానిధి స్కూల్, జిల్లా పరిషత్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఖాదర్ బాషా, అమలాపురం డిఎస్పీ ఎం. అంబికా ప్రసాద్, ఆర్మడ్ డిఎస్పీ విజయ సారధి, సిఐలు క్రాంతి కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

31న డొక్కా సీతమ్మ కీర్తి పురస్కారాలు

విశాలాంధ్ర - అమలాపురం : అపర అన్నపూర్ణ నిత్యాన్న దానకర్త డొక్కా సీతమ్మ పేరుమీద సాహిత్య, సామాజిక, కళా రంగాలలో విశేషమైన ప్రతిభ చూపిన ప్రతిభావంతులకు ఫిలంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో అందించనున్నారు. వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి రాజాయెనా నిర్వహణలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన జరుగుతుంది. అక్టోబర్ 31వ తేదీ మంగళవారం అమలాపురంలో మధ్యాహ్నం శుభ గృహ ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగే సభలో డొక్కా సీతమ్మ కీర్తి పురస్కారాలు జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా అందజేస్తారని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్ బివివి సత్యనారాయణ శనివారం తెలిపారు. అతిథిగా ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, ఆంధ్రప్రదేశ్ దృశ్యకళల అకాడమీ చైర్ పర్సన్ కుడిపూడి సత్య శైలజ, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు, ఓపి ఐఎస్ ఎస్‌సి సెక్యూరిటీ ఏజెన్సీ మేనేజింగ్ పార్ట్నర్ డాక్టర్ ఎస్‌కె ఎం వల్లీ, డొక్కా బివిఎస్ కామేశ్వరరావు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి పాల్గొని పురస్కార గ్రహీతలను సన్మానిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమలాపురంలో శనివారం మధ్యాహ్నం సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ కీర్తి పురస్కారాల బ్రోచర్లను శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు (నాని రాజు) ఆవిష్కరించారు. నిరంతరం సమాజంలోని ప్రతిభావంతులను గుర్తించి సన్మానిస్తున్న ఫిలంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి రాజాయెనాను జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ అభినందించారు.

ఎంపీఎస్ నిర్వహణకు అన్ని రకాల చర్యలు

-విద్యార్థులను స్కూల్‌కు పంపించండి
-తల్లి దండ్రులకు జిల్లా విద్యా శాఖాధికారిణి విజ్ఞప్తి

విశాలాంధ్ర - మండపేట : మండపేట పబ్లిక్ స్కూల్ నిర్వహణ సక్రమంగా జరపడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని జిల్లా విద్యా శాఖాధికారిణి కమల కుమారి తెలిపారు. దసరా సెలవుల అనంతరం మూడు రోజుల పాటు కొన్ని సమస్యల వల్ల మారేడుబాకలో ఉన్న మండపేట పబ్లిక్ స్కూల్ (ఎంపీఎస్)కు తాత్కాలిక విరామం కలిగిన నేపథ్యంలో తిరిగి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంఈవో కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు తాము మండపేట విచ్చేసి ఎంపీఎస్ పరిశీలించినట్టు తెలిపారు. అక్కడ వాతావరణం అంతా ప్రశాంతంగా ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఇతర సిబ్బందిని సమీక్షించడం జరిగిందన్నారు. ఈ లోగా తమకు విద్యార్థుల తరపున తల్లి దండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టు కోవాలని కోరినట్టు తెలిపారు. పాఠశాలను పునః ప్రారంభించాలని వినతి పత్రం ఇచ్చారన్నారు. సమావేశంలో డీవైఈవో, ఎంఈవో నాయుడు రామచంద్రరావు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి

-ఎంపీఎస్ అంశాన్ని స్వలాభాలకు వాడుకోవద్దు
-టౌన్ సీఐ శ్రీధర్ కుమార్

విశాలాంధ్ర - మండపేట : మండపేట పబ్లిక్ స్కూల్ రీ ఓపెన్ చేయించే అంశాన్ని ఎవరి స్వలాభాలకు వాడుకోకుండా పాఠశాల నిర్వహణకు సహకరించాలని రూరల్ సీఐ, టౌన్ ఇన్‌ఛార్జ్ కొమ్ముల శ్రీధర్ కుమార్ కోరారు. మెయిన్ రోడ్డులో ఉన్న ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఎంపీఎస్‌కు సంబంధించిన సమస్య లపై ఇరు వర్గాలు స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారని తెలిపారు. ఉభయులూ ఇచ్చిన ఫిర్యాదులు మేరకు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు పాఠశాల ఓపెన్ చేసినట్టు తెలిపారు. అక్కడ పోలీసు భద్రత కూడా ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలకు విద్యార్థులు గానీ ఉపాధ్యాయులు గానీ రాలేదన్నారు. భయాందోళన చెందకుండా పిల్లలు, ఉపాధ్యాయులు ధైర్యంగా పాఠశాలకు రావచ్చన్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు.

CHANGE OF NAME

I, PATSAMATLA N MANIKANTA RAJA GOPALA VARMA (NEW NAME), S/o PATSAMATLA BHIMARAJU, Previously called PATSAMATLA NAGA MANIKANTA RAJA GOPALA VARMA (OLD NAME), Resident of H. No. 3-207/2, Pallapu Veedhi, Atreyapuram Village, Atreyapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District, Andhra Pradesh, Now Changed my name from PATSAMATLA NAGA MANIKANTA RAJA GOPALA VARMA (OLD NAME) to PATSAMATLA N MANIKANTA RAJA GOPALA VARMA (NEW NAME) Today onwards Use my New Name for all further Transactions.

కష్టాల కడలిలో వరి రైతులు

ఎండిపోతున్న పొలాలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మెట్ట ప్రాంతంగా పిలవబడే జగ్గంపేట మండలంలోని భూములు ఒకప్పుడు మెట్ట భూములుగా ఉండేవి. తోట వెంకట చలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా జగ్గంపేట మండలానికి సాగునీరు అందడంతో మెట్ట భూములు కాస్తా వరి సాగు భూముల య్యాయి. అప్పటి నుండి ఈ ప్రాంతంలోని రైతులు వరిని సాగు చేస్తున్నారు. ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా జగ్గంపేట మండలంలో 8,735 ఎకరాల్లో వరిని సాగు చేశారు. ఏలేరు ఆయకట్టు భూములు పుష్కలంగా ఉంటే, పుష్కర ఆయకట్టు భూములు మాత్రం ఎండిపోతున్నాయి. పుష్కర నీరైనా వస్తుంది, వర్షాలైనా కురుస్తాయి అని జూలై, ఆగస్టు నెలల్లో

కురిసిన వర్షాలకు రైతులు వరి నాట్లు వేశారు. నాట్లు ఎదిగాయి. గింజ పొదిగే దశ వరకూ చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీటితో రక్షించుకోగలిగారు. ఇక రక్షించుకోలేని పరిస్థితులు కనిపించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎండలు విపరీతంగా ఉండటంతో చెరువుల్లో ఉండే కొద్దిపాటి నీరు ఇంకి పోవడంతో సాగు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగునీరు అందించే పుష్కర పైపు లైన్లు తాళ్లూరు వద్ద రిపేరుకు రావడంతో మండలంలోని రాజపూడి, జె. కొత్తూరు, మన్యంవారిపాలెం, గోవిందపురం, కాండ్రెగుల, గొల్లలగుంట, గుర్రంపాలెం గ్రామాల్లోని వరి పంటలు బీటలు వారుతున్నాయి. ఎకరాకు రూ. 30 నుండి 40 వేలు పెట్టుబడి పెట్టామని, సాగునీరు అందక తమ పొలాలు పూర్తిగా నష్టపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు కరుణిస్తాడని చూస్తున్నామని, వర్షాలు కురిసినా, పుష్కర అందించినా తమ పొలాలు కొద్దిమేరకైనా దక్కుతాయని రైతులు పేర్కొంటున్నారు. పుష్కర అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మడ అడవులు తీరప్రాంత రక్షణ కవచం

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మీనా కుమార్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక అవగాహనా కార్యక్రమం శనివారం జరిగింది. జిల్లా అధ్యక్షులు విశ్రాంత ఆచార్యుడు ఈఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మడ అడవులు తీరప్రాంత రక్షణ కవచమని అనేక జలచరాలు, వలసపక్షుల జాతులకు పురిటిగడ్డగా ఉపయోగపడుతున్నాయి అన్నారు. జీవ వైవిధ్యంను కాపాడి, పర్యావరణాన్ని రక్షిస్తున్నాయని ఇటువంటి మడ అడవుల సంరక్షణ అందరి బాధ్యత ఆయన అన్నారు. వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ చెకుముకి సంబరాలు నవంబర్ 10 నుండి వచ్చే సంవత్సరం జనవరి 28 వరకు నిర్వహించబడతాయి. ఈ సంబరాలు విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసి అభివృద్ధికి తోడ్పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లం విశ్రాంత ఉపాధ్యాయుడు కె.చిన్నబ్బాయి పాఠశాల చరిత్ర, సైన్సు ప్రాముఖ్యత గురించి వివరించి సైన్సు పాటను పాడి ఒక ప్రయోగాన్ని చేసి చూపారు. ముమ్మిడివరం కమిటీ నాయకులు కె సత్యనారాయణ, వి. వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇది మా అడ్డా - మీరు రావద్దు

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక శ్రీపాద శ్రీ వల్లభ దేవస్థానం భక్తుల కిటకిటతో పాటు వివాదాలతోను ముడిపడిపోయింది. ఈ దేవస్థానం ప్రాంతంలో ఓ యూనియన్ పుట్టుకొచ్చింది. అదే శ్రీపాద శ్రీ వల్లభ స్వామి మాజిక్ - టవేరా ఓనర్స్ అండ్ డ్రైవర్స్ రిజిస్టర్ నెంబర్.9/2017. ఈ యూనియన్ వారు వేరే ప్రాంతం నుండి వాహనాల్లో భక్తులను తీసుకుని శ్రీపాద శ్రీ వల్లభ దేవస్థానానికి తీసుకువస్తే వారిని అడ్డుకోవడం, వారిపై దాడి చేస్తున్నారని, వేరే ప్రాంతం డ్రైవర్లు వాపోతున్నారు. శ్యామల్ రావు అనే కారు డ్రైవర్ పిఠాపురం రైల్వే స్టేషన్ నుండి శ్రీపాద శ్రీ వల్లభ దేవస్థానానికి భక్తులను తీసుకొచ్చాడు. అక్కడ యూనియన్ సభ్యుడు విజయ్ తనపై దాడి చేశాడని శ్యామలరావు ఆరోపిస్తూ గుడి ముందు బైఠాయించి ధర్నాకు దిగాడు. ఈ సందర్భంగా డ్రైవర్ శ్యామలరావు మాట్లాడుతూ ప్రతిసారి ఇక్కడ యూనియన్ సభ్యులు దాడులు చేస్తున్నారని పోలీసుస్టేషన్లో సెటిల్మెంట్లతో ముగిసిపోతున్నాయని అన్నారు. పిఠాపురం ఎస్సై, ఆలయ చైర్మన్ రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల సత్యనారాయణ, పడాల రమణ కోరారు. భారతదేశంలో ప్రథమ కార్మిక సంఘంగా 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై నగరంలో స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన స్థాపించి ఈనెల 31వ తేదీ నాటికి 103 సంవత్సరాలు పూర్తి చేసుకుని 104వ సంవత్సరంలో అడుగు పెడుతూ కార్మికులకు అండదండగా నిలిచి 44 కార్మిక చట్టాలను సాధించి పెట్టిన ఎఐటియుసి, ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదని తెలిపారు. కార్మికులకు అండదండగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాడుతున్న సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని, అక్టోబర్ 31వ తేదీ నాడు రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక సంఘాల అడ్డాల వద్ద జెండా పతాక ఆవిష్కరణలు ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

సర్పంచ్ తాతాజీ మరణం తీరని లోటు

విశాలాంధ్ర - రౌతులపూడి : బలరామపురం గ్రామ సర్పంచ్ దాసరి తాతాజీ ఆకస్మిక మరణంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. సర్పంచి తాతాజీ మరణం గ్రామానికి తీరని లోటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచిగా పదవి చేపట్టిన తక్కువ సమయంలోనే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజలు గుర్తు చేసుకున్నారు. సౌమ్యుడు, మృదుస్వభావి అయిన తాతాజీ మరణంతో యావత్ గ్రామమంతా కన్నీటి పర్యంతమయ్యారు. కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

త్వరలోనే మంచినీటి సమస్య పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - శంఖవరం : త్వరలోనే ప్రజలకు తాగునీటి సమస్యకు తగిన చర్యలు చేపట్టి మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని శంఖవరం మండల ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ తేజా తెలిపారు. మండలంలోని కత్తిపూడి పంతం వారి మెట్టపై పద్మనాభనగర్ కాలనీలో ఇటీవల కాలంలో నూతనంగా నిర్మించిన ట్యాంకు ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందుతున్నదా లేదా అనే అంశంపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ తేజ శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులకు గురవుతున్న పద్మనాభ నగర్ ప్రజలు నూతన వాటర్ ట్యాంక్ ప్రారంభించడంతో సంతృప్తిగా ఉన్నారని ఇంకా అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో పైపులైన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల నీరు పూర్తిస్థాయిలో లభించక నిరాశకు గురి అవుతున్నారని త్వరలోనే సమస్యను పరిష్కరించి పూర్తిస్థాయిలో అందరికీ నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, కాంట్రాక్టర్ బాలకృష్ణ, ఏఏ ఎల్‌పి ఇఇ ఎస్‌ఏ వై వెంకట్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రచార ఆయుధంగా కెనాల్ రోడ్డు

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గ కేంద్రం అనపర్తి కెనాల్ రోడ్ గోతులతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇది ఈనాటి సమస్య కాదు. గత ఐదేళ్ల క్రితం నుండి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్న తీవ్ర సమస్య. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇది ప్రజలు, ప్రయాణికులకు తీరని సమస్యగా మారింది. ఏ పార్టీ ప్రతిపక్షంలో ఉంటే ఆ పార్టీకి మాత్రం ఎన్నికల సమయంలో ఈ రోడ్డు ప్రచార ఆయుధంగా ఉపయోగపడుతుందని అనడంలో ఎటువంటి సందేహం లేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇదే కెనాల్ రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉందని ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అనపర్తి నుండి బిక్కవోలు వరకు పాదయాత్ర చేసి నిరసన వ్యక్తం చేయగా ప్రజల నుండి అనూహ్య స్పందనవచ్చింది. దానికి తగ్గట్టే ఎమ్మెల్యేగా సత్తి సూర్యనారాయణ రెడ్డి విజయం సాధించడంతో కెనాల్ రోడ్డుకి ఒకరకంగా మోక్షం లభించిందని అనుకున్నప్పటికీ మళ్లీ కొంతకాలానికి యధావిధిగా గోతులు పడడంతో ప్రస్తుతం ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్య వర్ణనాతీతం. 2024 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇదే కెనాల్ రోడ్డు దుస్థితిపై ఆందోళన చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం.

వేగేశ్వరపురంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - తాళ్లపూడి : పేద ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యం కల్పించటమే జగనన్న సురక్ష ఉద్దేశ్యమని పలువురు వైకాపా నాయకులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. వేగేశ్వరపురం గ్రామ సచివాలయం 2 పరిధిలో ప్రజలకు ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు ఆధ్వర్యంలో జరిగిన సురక్ష కార్యక్రమానికి మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేస్వర రావు, మండల వైకాపా గౌరవ అధ్యక్షులు సిద్ధంశెట్టి కృష్ణ, ఏఎంసి వల్లభసెట్టి శ్రీను, ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, ఎస్సి సెల్ నాయకులు సిర్రా గంగారావు, వైకాపా నాయకులు తోట రామకృష్ణ, నామా ప్రకాశం, కొవ్వూరుకు చెందిన బండి అబ్బులు, నున్న కృష్ణ ఎంపిటిసి లక్ష్మణరావు, తైలం ప్రసాద్, సూలా పోసియ్య పాల్గొన్నారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
EP No.30 of 2019 In
AC No: 514 of 2011

Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **V.V.Sastry, Amalapuram** ...D Hr.
Vs
Srinivasa Rao Gumella & another ... J.Drs

1st JDr: Srinivasa Rao Gumella, S/o.meerayya, Pasarlapudi, Mamidikuduru (M).

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **03-11-2023** at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram (VRVS)
Amalapuram Advocate, Amalapuram
Dt.28-10-2023 98492 93793

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 37/2023

Between:
Bandaru Veera Venkata Satyanarayana ...Petitioner
and
1) Puppala Veera Venkata Satya Surendar
2) Smt. Panda Manasa ...Respondents

To,
1) Puppala Veera Venkata Satya Surendar S/o. Puppala Surya Prasad, Aged 34 Years, D.No. 11-177, Venkatarama Nagar, Beside Street of Sivalayam, Indrapalem, Kakinada Rural Mandal.
2) Smt. Panda Manasa W/o. Kotikalapudi Naga Venkata Ganesh, Aged 35 Years, D.No.15-1A-1, Church Street, Venkataratnapuram, Kakinada.

ది. 28-06-2023న దాఖ్యమెంటు నెంబరు 9270/2023గా కాకినాడ సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ రెస్పాండెంటు అయిన పుప్పాల వీర వెంకట సత్య సురేందర్ గారు 2వ రెస్పాండెంటు అయిన పండ మానస గారి పేరున వ్రాసిన క్రియ దస్తావేజు చెల్లదని, పిటీషనరుకు మరియు ఇతర క్రెడిటార్లుకు రావలసిన బాకీలు నిమిత్తం సదరాస్తిని అటాచ్ రిసీవరు, రాజమండ్రి వారు స్వాధీన పరచుకుని వేలం వేయించుట ద్వారా క్రెడిటార్ల యొక్క బాకీలు రాబట్టమని దాఖలు చేసిన పై నెంబరు పిటీషను వాయిదా **ది. 15-11-2023** కాబట్టి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వాయిదా తేదీ **ఉదయం గం. 10-30 నిలకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి తెలుపుకోవచ్చును.

షెడ్యూల్: East Godavari District (Now Kakinada District), Kakinada Sub-Registry, Kakinada Mandal, Indrapalem Village, S.No. 2/3, Assessment No. 2777, D.No. 11-177 Building with Ground and First Floors in 105 Sq. Yards bounded by: **East:** 22.6 feet - House and Site of Kanakala Venkata Madhusudhana Rao; **West:** 22.6 feet - Cement Road; **North:** 42 feet - Site belongs to Rayudu Pothuraju; **South:** 42 feet - House of Dangeti Baburao.

With all easementary rights etc.
వాయిదా తేది : **15-11-2023**
(శ్రీ కోర్టువారి అనుమతితో)
ముత్తింటి విశ్వేశ్వరరావు
కాకినాడ, ది.29-10-2023 అడ్వకేట్, పేర్రాజు పేట కాకినాడ. సెల్: 9848472625

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 34/2023

Between :
Nandam Penta Rao, S/o. Suryanarayana, Aged 32 years, Occ. Nill, R/o. D.No.26-5-22, Duggiralavari Veedhi, Kakinada....Petitioner
and
Chirla Chandra Reddy & 11 Others ...Respondents

To, Respondents :
1) **Chirla Chandra Reddy,** S/o. Suryanarayana Occ. Nill, Aged 32 Years, R/o. D.No.26-5-22, Duggiralavari Veedhi, Kakinada.
2) **Reddi Suresh,** S/o. Not Known, Aged 42 Years, Business, R/o. Saidulapeta, 2nd Street, Mandapeta.
3) **Medapati Ayyappa Reddy,** S/o. Not Known Aged 37 Years, Business, R/o. Machavaram Village.
4) **Sathi Chinna Reddy,** S/o. Not known, Aged 50 Years, Business, R/o. Kuthukuluru Village, Anaparthi Mandal.
5) **Seeram Venkata Ramana Murthy,** S/o. Not Known, Aged 45 Years, Business, R/o. Backside of Saptagiri Theatre, Mandapeta, Mandapeta Mandal.
6) **Mutyala Chandra Mohan,** S/o. Not Known, Aged 55 Years, Business, R/o. Upstair House of Syndicate Bank, Mandapeta, Mandapeta Mandal.
7) **Chundru Papa Rao @ Pradeep,** S/o. Not Known, Aged 40 Years, Business, R/o. Backside Krishna Mahal, Mandapeta, Mandapeta Mandal.
8) **Medapati Srinivasa Reddy,** S/o. Not Known Aged 50 Years, Business, R/o. Machavaram Village.
9) **Varre Suresh,** S/o. Not Known, Aged 30 Years R/o. Vijayalakshmi Nagar, Mandapeta.
10) **Nallamati Durga Nagar Mani,** W/o. Not Known, Aged 50 Years, R/o. Gollalapuntha, Mandapeta.
11) **Satti Satish Reddy,** S/o. Not Known, Aged 55 Years, Prop. of Devi Finance and Priyanka Fertilizers and General Stores, Jonnada.
12) **Satti Eswar Reddy,** S/o. Not Known, Aged 55 Years, Business, R/o. Ramavaram Village, Anaparthi Mandal.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరే తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్లు మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట **ది. 31-10-2023 తేదీన ఉదయం గం. 10-30 నిలకు** స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K. SANKU SINGH, Advocate
D.No. 27-5-2, Buddavarapuvari Street, Masjid Backside, Kakinada. Cell: 9848164808

వాల్మీకి జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : రామాయణ మహాకావ్యాన్ని ఈ సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి తన జీవిత కాలంలో పాప, పుణ్య కర్మలను ప్రక్షాళన చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ పట్టణ ఏఎంసీ చైర్మన్ పసుపులేటి వెంకట లక్ష్మి, అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి స్ఫూర్తిదాయక మన్నారు. అడవుల్లో సంచరిస్తూ బోయవాడిగా జీవితం గడుపుతున్న వాల్మీకి మహర్షిగా తన జీవితాన్ని మలుచుకోవడమే కాకుండా అద్భుతమైన రామాయణ ఇతిహాసాన్ని సమాజానికి అందించడం ద్వారా సంస్కృత భాషలో ఆది కవిగా వాల్మీకి కీర్తి గడించారన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి దేశ చరిత్రతో సంబంధం ఉన్న పెద్దలు, దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసి అమూల్యమైన సేవలందించిన మరెందరో మహానుభావుల కీర్తి ప్రతిష్టలు, వారి జీవిత విశేషాలు నేటి తరానికి తెలిసే విధంగా ప్రముఖల జయంతి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, ఇన్‌చార్జి జిల్లా బీసీ సంక్షేమ అధికారి, పెద్దాపురం డీఎల్డీవో కెఎస్వీ ప్రసాద్ రాజు, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం

హోంమంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర-కొవ్వూరు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి ప్రజల ఇంటివద్దకే అందించారని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. శనివారం కొవ్వూరు టౌన్‌లోని లిటరరీ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే విషయంపై కొవ్వూరు పట్టణ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకుల, కన్వీనర్లు, గృహసారథులు, వాలం టీర్లతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను ప్రతిఇంటికీ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర - అంబాజీపేట : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నారని కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచ్ నాగాబత్తుల శాంత కుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లారు. సురక్ష పథకంలో అన్ని వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు, మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందివ్వడం పేద ప్రజలకు మరింత సౌఖ్యంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేతల నాగరాజు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, సొసైటీ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్, కోమలి అనంతలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు వెంకటలక్ష్మి, దుర్గాదేవి, కృష్ణవేణి, విజయ, రత్నకుమారి తదితరులున్నారు.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర - పెద్దాపురం : సమాజంలో అమర జీవుల త్యాగాలు వెలకట్టలేనివని పెద్దాపురం డిఎస్పీ కె. లతాకుమారి అన్నారు. అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో డిఎస్పీ లతాకుమారి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకమైనదన్నారు. సమాజం కోసం అమరజీవుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు జోహార్లు అర్పించారు. తొలుత పోలీస్ సిబ్బంది రక్తదానం చేయగా సుమారు 120 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం సీఐ రవికుమార్, సామర్లకోట సీఐ దుర్గాప్రసాద్, పెద్దాపురం ఎస్ఐ వెలుగుల సురేష్, సామర్లకోట ట్రాఫిక్ ఏఎస్ఐ రత్నం, పోలీస్ సిబ్బంది ఆయా సచివాయాల మహిళా పోలీసులు. ఆటో యూనియన్ వర్కర్లు, ఆయా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారిపై గుంతలు పూడ్చిన మహిళలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: గుంతలను పూడ్పించి, ప్రమాదాల నుండి కాపాడాలని సంవత్సర కాలంగా అధికారులకు మొరపెట్టుకున్నా, స్పందించకపోవడంతో మహిళలు తమ రోడ్డుకు తామే స్వయంగా మరమ్మతులు చేసుకున్నారు. ఈ సంఘటన శనివారం ఉండ్రాజవరం మండలం, తాడిపర్రు లో చోటుచేసుకుంది. ఒకటవ వార్డుకు చెందిన మహిళలు అక్కిన రత్నం, అక్కిన పద్మ, అక్కిన సత్యవతి, అక్కిన పద్మావతి, అక్కిన విశాల, అక్కిన చిన్నమ్మ, జజ్జవరపు సీతారత్నం, పండితారాధ్యుల వీరభద్ర గిరిజ, పొట్ల చెరువు పద్మావతి, తదితర మహిళలు మోర్త -పెరవలి ఆర్ అండ్ బి రహదారి, తాడిపర్రు ఒకటవ వార్డు వద్ద, రోడ్డుకు పెద్ద గుంతలు ఏర్పడడంతో పూరించమని ఆర్ అండ్ బి ఏఈ ని కోరినట్లు తెలిపారు. రోడ్డు మరమ్మతులకు రెండు లక్షల రూపాయలు మంజూరయ్యిందని, ప్రస్తుతం నిధులు లేకపోవడంతో పనులు ప్రారంభించలేదన్నట్లు తెలిపారు. గుంతలో పడి అనేకమంది వాహనదారులు, విద్యార్థులు ప్రతిరోజు ప్రమాదాలకు గురికావడం చూసి ఆ మహిళలు ఒక్కొక్కరు 500 రూపాయలు చొప్పున ఆరువేల రూపాయలు సేకరించి, రోడ్డు పనులు తామే చేసుకున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నప్పటికీ, ప్రయాణాలకు సరియైన రహదారులు లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్తు గ్యారంటీ లబ్దిదారులను గుర్తించండి

విశాలాంధ్ర -భీమవరం: నవంబర్ 1వ తేదీ నుండి జనసేనపార్టీ నాయకులతో కలసి క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జిలు తమ బూత్ పరిధిలోని భవిష్యత్తు గ్యారెంటీ లబ్దిదారులను గుర్తించి రిజిస్ట్రేషన్ చేయించాలని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం నియోజకవర్గ భవిష్యత్తు గ్యారెంటీ అవగాహన సదస్సును క్లస్టర్ యూనిట్,బూత్ ఇన్చార్జిలకు జిల్లా టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇదే సందర్భంలో భవిష్యత్తు గ్యారంటీ లబ్దిదారులను గుర్తించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ వైసిపి ముఖ్యమంత్రి జగన్ టిడిపి అధినేత చంద్రబాబును ఏదోరకంగా అరెస్టుచేసి జైల్లో ఉంచితే టిడిపి నాయకులు కార్యకర్తలు తనకు లొంగిపోతారు అనుకోవడం అవివేకమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, నాయకులు రేవు వెంకన్న, కౌరు పృధ్వీశంకర్, క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరామర్శించిన జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామనికి చెందిన వంగపండు నాగరాజు ఇటీవలే యాక్సిడెంట్ కారణంగా గాయాల పాలయ్యారు. శనివారం ఆయనను పరామర్శించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు,ఆయనతో పాటు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వాకుమూడి ఇంద్ర కుమార్, నిమ్మల ముఖేష్, నిమ్మల దుర్గా ప్రసాద్, తాటిపర్తి జీవ, కౌరు రవి, అడపా త్రినాథ్, కర్నాటి మురళీ, ఉత్తరిల్లి చందు, మణికంఠ, మద్దాల వర్మ, సుబ్రహ్మణ్యం, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీ హవా

నూజివీడు ఎంఎల్ఏ ప్రతాప్

విశాలాంధ్ర-చాట్రాయి: రాష్ట్రంలో జగన్ గాలి వీస్తోందని చంద్రబాబు ఎన్ని నాటకాలడినా మళ్ళీ జగనే ముఖ్యమంత్రి అవుతారని నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం మండలం లోని బూరుగగూడెం గ్రామంలో మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే అనే అంశంపై జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 650వాగ్దానాలు చేసి 3వాగ్దానాలు కూడా అమలుచేయలేని నాయకుడని అన్నారు. టిడిపి రాజ్యసభ సభ్యులను చంద్రబాబే బిజెపి లోకి పంపి దొంగాటలాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, వైసిపి నాయకులు దామెర ప్రసాద్ బాబు, చెలికాని బాబ్జి, పుచ్చకాయల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చూట్ దొర విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆకివీడు : ఆకివీడు పంచాయతీకి మొట్టమొదటి సర్పంచ్ చూట్ దొర అని ఇప్పుడు ఆకివీడు నడిబొడ్డులో ఉన్న దొర గారి చెరువు ఆయన పేరు మీదే ఉందని అందు వలన దొరగారి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా అక్కడ చూట్ దొర విగ్రహాన్ని నిర్మించాలని కోరుతూ ఆకివీడు మండల క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో నగర్ పంచాయతీ కమిషనర్ కృష్ణ మోహన్, నగర పంచాయతీ చైర్మన్ జామి హైమావతి లకు వినతి పత్రం అందజేశారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి స్థలాన్ని కేటాయించి షాపులు నిర్మాణం కూడా చేసే విధంగా నగర పంచాయతీ అధికారులు, పాలకవర్గం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి 15 అంశాల కార్యక్రమం క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు బిషప్ ప్రసాద్ రాజు, సిబిసిఎన్‌సి సెక్రటరీ జి. జోసెఫ్ రాజు, నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యులు సావిత్రమ్మ తోపాటు క్రిస్టియన్ మహిళలు , సంఘస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు

విశాలాంధ్ర-ఏలూరు: అవసరత కలిగిన దివ్యాంగులకు కృత్రిమ చేతులు అమరిక ఎల్లెన్ మెడోస్ ప్రోస్థటిక్ హ్యాండ్ ఫౌండేషన్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరివారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ చేతులు తయారుచేసి ఉచితంగా ఇవ్వబడతాయని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు,జి.సి.హెచ్. ప్రభాకర్ తెలిపారు. కృత్రిమ చేతులు తయారు చేయించు కొనుటకుసుమారు రు.36వేలు దాకా ఖర్చు అవుతుందని అయితే వాటిని అధునాతన పద్ధతిలో తయారు చేయబడి, ఉచితముగా పంపిణీ చేయబడే ఈ శిబిరానికి, అవసరం అయిన దివ్యాంగులు మోచేయి క్రింద కనీసం నాలుగు అంగుళాలు చేయి గల దివ్యాంగులు మొబైల్ నెంబరు 72074 03150 నకు ఫోను చేసి రిజిస్ట్రేషన్ చేయించుకో వలసినదిగా, ఉచితముగా పొంద వలసినదిగా కోరారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అవసరం అయిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకో వలసినదిగా ప్రభాకర రావు కోరారు.

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని చింతలపూడి ఎమ్మెల్యే వి.ఆర్.ఎలిజా అన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారంతో 200 వ రోజుకు చేరుకోవడంతో సందర్భంగా స్థానిక గంగానమ్మ గుడి సెంటర్లో ఎమ్మెల్యే ఎలిజా ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముందుగా మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీమద్ది ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే ఎలిజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నుండి జంగారెడ్డిగూడెం పట్టణంలోని గంగానమ్మ గుడి సెంటర్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యేలను వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించడంతో 200 రోజులపాటు నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్న ప్రభుత్వం వస్తుందని అందుకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే ఎలీజా కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోల్నాటి బాబ్జి, మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం చైర్పర్సన్ కీసరి సరితా రెడ్డి ,ఎంపీపీ కొదమజ్యోతి,పట్టణ వైసీపీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంబంధం లేకుండా రైతులకు మద్దతు ధరను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని గత సంవత్సరం నుండి కూడా అమల్లో ఉందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శనివారం గణపవరం మండలం చిలకంపాడు (సిహెచ్ అగ్రహారం) గ్రామంలో 2023 ఖరీఫ్ సీజన్ పురస్కరించుకుని రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులు మధ్య దళారీల చేతిలో పడకుండా నేరుగా రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసుల రాజు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డి ఎం సివిల్ సప్లై అధికారి శివరాం ప్రసాద్, డి.ఎస్.ఓ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

రాజమహేంద్రి స్కూల్లో ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లాల ఎస్జిఎఫ్ రైఫిల్ షూటింగ్ పోటీలు

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థులు,క్రీడాకారులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అంకిత భావంతో కృషి చేయాలని డివైఈవో ఈ.నారాయణ అన్నారు. మండలంలోని సంపతనగరం గ్రామంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల 67వ ఎస్జిఎఫ్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ పోటీలను డివైఈవో నారాయణ శనివారం ప్రారంభించారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు రైఫిల్‌తో లక్ష్యాన్ని షూట్ చేశారు. .రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టి.కె.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 67వ అంతర్ జిల్లా ఎస్జిఎఫ్ రైఫిల్ షూటింగ్ పోటీలు తమ విద్యాసంస్థల్లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే నెల 18,19 రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరిగేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్జిఎఫ్ క్రీడా పోటీల కార్యదర్శి ఎఎస్.అర్.కె.వి.స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హాజరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్స్ భీమిరెడ్డి నాగేంద్రుడు,కప్పల వరలక్ష్మి, జేవీఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, తదతరులు పాల్గొన్నారు.

సిఎస్ఐఆర్, సిఎఫ్టిఆర్ఐ తో నన్నయ్య ఎంవోయూ

విశాలాంధ్ర - రాజానగరం : కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్) సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎస్ఐ ఆర్) మైసూరుతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయా నికి అవగాహన ఒప్పందం కుదిరిందని నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన ఎంవోయూ కార్యక్రమానికి నన్నయ ఉపకుల పతి ఆచార్య కె.పద్మరాజు తో పాటు డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య తోలేటి జానకిరామ్, సిఎస్ఐఆర్, సిఎఫ్టిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ ఆచార్య పి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డీన్ ఫ్యాకల్టీ సైన్సెస్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగాధిపతి డా.డి.కళ్యాణి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ మైసూర్ లోని సి.ఎఫ్.టి.ఆర్.ఐ. వంటి ప్రముఖ సంస్థలలో ఎంవోయు ద్వారా రెండు సంవత్సరాల ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సుకు మార్గనిర్దేశం చేయడం, ప్రోగ్రామ్ రూపకల్పన కోసం నిపుణులను బి.ఓ.ఎస్ కి నామినేట్ చేయడం, అతిథి ఉపన్యాసాలను నిర్వహించడం,చెల్లింపు ప్రాతిపదికన విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్‌ను ఆఫర్ చేయడం వంటి ప్రయోజనాలు అందుతాయన్నారు. అలాగే ఆదికవి నన్నయ యూనివర్సిటీ బాధ్యతలు గా ప్రాంతీయ సాంప్రదాయ ఆహారాలు మరియు ముడి పదార్థాలపై సర్వేలు నిర్వహించడం, సాంప్రదాయ మరియు ఇతర ఆహార పదార్థాల ప్రాసెసింగ్‌పై డేటా సేకరణ, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా ఈ ప్రాంతంలో ఫుడ్ సైన్స్ వాటి సాంకేతికతలను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాలు మరియు ఇతర సహాయాన్ని అందిస్తామన్నారు. 2024లో 9 మిలియన్స్ ఉద్యోగావకాశాలు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తాయని ప్రముఖ పత్రిక ప్రచురణలను ఉదహరిస్తూ చెప్పారు. ఆదికవి నన్నయ వర్సిటీ అందిస్తున్న ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా వర్సిటీ వీసిలు,అధికారులు ప్రసంగించారు.

వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా కమిటీ సేవలు అందించాలి

విశాలాంధ్ర-భీమవరం: వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా కమిటీ ఉత్తమ సేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి కృష్ణవేణి అన్నారు. జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశం మందిరంలో జిల్లా వయోవృద్ధుల నూతన కమిటీ తొలి సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి పాల్గొన్నారు. తొలుత జిల్లా కమిటీ సభ్యులు పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ నూతన జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా కమిటీ ఏర్పాటు చేసుకొవడం మంచి శుభసూచకం అన్నారు. క్రమం తప్పకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాలు జరుగుతాయని, అందరు హాజరై వయోవృద్ధుల సంక్షేమానికి మంచి సేవలు అందించాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా వయోవృద్ధుల సంక్షేమం అప్పిలెట్ ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 2007 వయోవృద్ధులు, తల్లిదండ్రులు రక్షణ పోషణ చట్టం ప్రకారం ప్రతీ బాధిత వృద్ధతల్లిదండ్రులకు సెక్షన్ 22/2 ప్రకారంవారి ఆస్తులకు, వారికి రక్షణ కల్పించవలసి ఉన్నదని, దీనికి పోలీస్ శాఖవారి సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాథుర్, ప్రతిభావంతులు సంక్షేమ సహాయ సంచాలకులు జిసిహెచ్ ప్రభాకర్, డిసిహెహెచ్ ఎస్ డాక్టర్ పి. సూర్యనారాయణ, డాక్టర్ సుగుణ రాజు, నరసాపురం ఆర్డీవో కార్యాలయం ఏవో యన్. వెంకటేశ్వరరావు, కన్సిలియేషన్ అధికారులు డి.వెంకట సురేష్ చంద్రాజీ, డాక్టర్ ఎం. వెంకటేశ్వర రావు, ప్రత్యేక ఆహ్వానితులు వెంపరాల నారాయణమూర్తి, కె. రామ చంద్రరావు, మెంబర్లు యం.కేశవోలు, బోణం పాండురంగ రావు,యం పుష్పాంజలి, ఎ. నాగ సూర్య సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - శంఖవరం : అర్హత కలిగిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని శంఖవరం తహసీల్దార్ కే సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం శంఖవరం తహసీల్దార్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నవంబరు 4, 5 తేదీలు డిసెంబరు 2,3 తేదీలలో ప్రత్యేక ప్రచార రోజులుగా పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు నమోదు చేయించు కునేలా ప్రచారం కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఓటు నమోదు కొరకై పత్రాలు బిఎల్ఓ వద్ద ఉంటాయని వారిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రేవతి తదితరులు పాల్గొన్నారు.

సూర్యచంద్రలో శాటిలైట్లపై అవగాహన

విశాలాంధ్ర - సీతానగరం: సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం స్పేస్ సెంటర్ శాటిలైట్ మానిటరింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో శాటిలైట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మామిడి సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇస్రోలో జరిగే ప్రయోగాల గురించి, చంద్రయాన్ విజయవంతం అవ్వడానికి కారణాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిరు శాస్త్రవేత్త మామిడి సతీష్‌ను పాఠశాల చైర్మన్ కనిక రెడ్డి, కరస్పాండెంట్ లక్ష్మీ ప్రసన్న శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫణీంద్ర, ఇంచార్జి రామకృష్ణ, ఏవో సుమంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సౌందర్య లహరి పారాయణం

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో ఆశ్వీజయ పూర్ణిమ సందర్భంగా శనివారం నాడు సౌందర్య లహరి పారాయణం జరిగింది. పూర్ణిమ పర్వదినం పురస్కరించుకుని ఉదయం మహాలక్ష్మి సరస్వతి వినాయకుడు ఆదిశంకరాచార్యులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురు ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరి 100 శ్లోకాలను పట్టించారు. జగద్గురు ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం మహిళ కమిటీ సభ్యులు సౌందర్యలహరి పారాయణం నిర్వహించారు. సౌందర్య లహరి పారాయణ మహిళా సభ్యులు నారాయణ లక్ష్మీ రాణి కరుటూరి సత్యవాణి ఉప్పలపాటి పద్మ చావా సునీత ఉప్పలపాటి ప్రసన్న కొండపల్లి శ్రీ లక్ష్మి చిరపూరి బేబీ స్వర్ణ దుర్గ వెలగా సుబ్బలక్ష్మి గద్దె మురళి కుమారి వెలగా బేబీ తదితరులు దాదాపు రెండు గంటలపాటు సౌందర్య లహరి పారాయణ చేశారు ఆలయ కమిటీ సభ్యులు చలంచర్ల హరినాథ్ తోట సత్యనారాయణ నారాయణ విశ్వేశ్వరరావు చిరాపూరి సత్యనారాయణ గౌరవ సలహాదారు విష్ణుభట్ల రామారావు విశేష సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

తణుకులో ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: మాల ఐక్యవేదిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం తణుకులో నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనానికి మండల ప్రజలు భారీగా తరలిరావాలని మాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు తిర్రే రవిదేవా శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా మాల సోదర సోదరీ మణులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన కోరారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణం, హౌసింగ్ బోర్డ్ కాలనీ అంబేద్కర్ భవనం లో నిర్వహించనున్న ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు జివి హర్ష కుమార్, సమత సైనిక్ దళ్ సౌత్ ఇండియా అధ్యక్షులు షాన్ రెంజర్ల రాజేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సిద్ధాంతల కొండబాబు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు.

బలుసుతిప్ప రోడ్డు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర - కాట్రేనికోన : పల్లంకుర్రు నుండి బలుసుతిప్ప వెళ్లే ప్రధాన రహదారిని కోటి 30 లక్షలతో రోడ్డును ఆధునికరించే పనులకు శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శంకుస్థాపన చేసారు. గ్రామీణ ప్రాంతంలో రహదారి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, తూర్పు డెల్టా చైర్మన్ యేడిద చక్రపాణి రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జె తిమ్మాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుభాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ ఇంటికి వెళ్ళి ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీనేనన్నారు. జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ మిరియాల రాజా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత హౌసింగ్ చైర్మన్ దొరబాబు రిబ్బన్ కట్ చేసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గృహ సారధుల మండల కన్వీనర్ గోపు మురళీ,నల్లల గోవిందు, గోలి రామారావు, పెంటా విజయ్ కుమార్, గంగరాజు, శేషారావు, సుందరెడ్డి రాజు, లక్కాకుల కృష్ణ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో ప్రత్తిపాడు సిహెచ్సిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాడు సిఐ ఎం. శేఖర్ బాబు ప్రారంభించారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి, పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్‌లు మరియు పోలీస్ సిబ్బంది తదితర యువకులు సుమారు 80 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్‌లో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎం. పవన్ కుమార్, జి. సతీష్, అబ్దుల్ నబి, కిషోర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - నిడదవోలు : కుటుంబంలోని అందరి ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని మండల పరిషత్ ప్రజా పరిషత్ చైర్మన్ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని రావిమెట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష తో రోగుల ఇంటి వద్దకే వైద్యులు వచ్చి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఎంతో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదల చెంతకు చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కే దక్కుతుందన్నారు. శిబిరంలో 540 రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోయ్యే సూరిబాబు, సర్పంచ్ కాల్థారి విజయలక్ష్మి, ఎంపీటీసీ ఉప్పులూరి తేజశ్రీ, సొసైటీ అధ్యక్షులు యాళ్ల రామారావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ జె.సంధ్య. జనరల్ సర్జన్ వినీల్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవిశంకర్ 60వ పుట్టినరోజు పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన విద్యా ర్థులు క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టిన రోజు పెళ్లి రోజు తదితర ప్రత్యేక దినాలలో పర్యావరణ హితంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకుని ప్రకృతి పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆదిత్య కన్స్ట్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రా రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైబడి ఫార్మసీ ఉపాధ్యాయుడుగా ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి, పలువురు పిహెచ్‌డి అభ్యర్థులకు గైడ్‌గా మార్గనిర్దేశం చేసి, ఫార్మా రంగంలో విద్యార్థులకు విలువైన పుస్తకాలు అందించిన రచయితగా గుర్తింపు పొంది పుస్తకాల ద్వారా వచ్చిన ధనాన్ని మదర్ తెరీసా సంస్థకు చెందేలా విరాళంగా ఇచ్చిన గొప్ప దాత డాక్టర్ రవిశంకర్ అని కొనియాడారు. డాక్టర్ రవిశంకర్ మరిన్ని వసంతాలు ఆయుఃఆరోగ్యాలతో జీవించాలని కోరుతూ ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎం శ్రీనివాసరెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సతీష్ కుమార్, గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్సంజయ్ కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్ కుమార్, ఆదిత్య కన్స్ట్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయే తర సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజమండ్రిలో గోల్డ్ పాయింట్ సెంటర్‌ను ప్రారంభించిన ముత్తూట్ ఎగ్జిమ్

విశాలాంధ్ర-రాజమండ్రి: భారీ వ్యాపార సమ్మేళనం ముత్తూట్ పప్పచన్ గ్రూప్ యొక్క విలువైన లోహపు విభాగం, ముత్తూట్ ఎగ్జిమ్ (పీ) లిమిటెడ్, తమ నూతన కేంద్రం ను రాజమండ్రి లోని కోటిపల్లి బస్టాండ్ టీ నగర్ వద్ద జీ ఎస్ రావు కాంప్లెక్స్ లో కొత్త ముత్తూట్ గోల్డ్ పాయింట్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ గోల్డ్ పాయింట్ సెంటర్ రాష్ట్రంలో ముత్తూట్ ఎగ్జిమ్ ప్రారంభించిన మూడవ సెంటర్ అవుతుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. వినియోగదారులకు తమ బంగారాన్ని విక్రయించడానికి విశ్వసనీయమైన నమ్మకమైన కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ వినియోగదారులు తమ బంగారాన్ని సౌకర్యవంతమైన, పారదర్శక విధానము లో విక్రయించవచ్చునని, ఈ కొత్త బ్రాంచ్‌తో, కంపెనీ ఈరోజు భారతదేశంలో 18 గోల్డ్ పాయింట్ సెంటర్‌లను కలిగి ఉందన్నారు, ఇందులో రెండు 'మొబైల్ ముత్తూట్ గోల్డ్ పాయింట్' సెంటర్లు కూడా వున్నాయని, ఇవి కస్టమర్ల ఇంటి నుండి బంగారాన్ని సేకరిస్తాయని, ముత్తూట్ ఎగ్జిమ్, తమ గోల్డ్ పాయింట్ సెంటర్‌ల ద్వారా, పాత ఉపయోగించిన బంగారు వస్తువులను నేరుగా వినియోగదారుల నుండి కొనుగోలు చేస్తాయని తెలిపారు.

ఉమ్మిడివారిపాలెంలో బాబుతో నేను

విశాలాంధ్ర-పెరవలి : శనివారం బాబుతో నేను అనే కార్యక్రమంలో బాగంగా పెరవలి మండలం ఉమ్మిడివారిపాలెంలో ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ గురించి నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతికాల రామకృష్ణమ్మ (శ్రీను) వేండ్ర వెంకట రామ్మూర్తి, చెన్నంశెట్టి శ్రీను, నల్లా సురేంద్ర, అక్కిన గంగాధరరావు, సలాది కృష్ణమూర్తి, సిరిగినీడి శేషగిరిరావు, రేలంగి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర -పెరవలి :మండలంలోని కొత్తపల్లి నల్లాకులవారి పాలెం గ్రామాలకు సంబంధించి పెరవలి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న నల్లాకుల వారి పాలెం ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెరవలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల లక్ష్యమని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈశిబిరంలో వైద్యులు విజయ్ కుమార్, హేమరాజు స్వాగత్, రవికుమార్ వైద్య సిబ్బంది రమణమూర్తి ఎన్ఆర్ జె జాన్ మిల్టన్ సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఆశావర్కర్లు సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల సత్యనారాయణ నక్క పాలేశ్వరరావు పాలా వెంకటేశ్వరరావు పాల పద్మ పిల్లా శ్రీనివాస్ కొర్ల ఉదయభాస్కరరావు బాలాజీ గ్రామపంచాయతీ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ జి. లోవరాజు అధ్యక్షతన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ముందుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాలంకరణ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి ఇంటికి నేరుగా వైద్య సిబ్బందిని పంపించి వైద్యపరమైన టెస్టులు చేయించి మందులు ఇవ్వడం గొప్ప విషయమని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ గొల్లల వీధి సచివాలయం పరిధిలో 4, 5, 6, వార్డు ప్రజలకు సంబంధించి 350 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. చిట్టి రాజు, కౌన్సిలర్స్ బొంతు సత్య శ్రీనివాస్, అబ్బ దాసుల శ్రీనివాసరావు, ములపర్తి బాలకృష్ణ, రెడ్డి హేమ సుందరి పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆదేశాల ప్రకారం స్థానిక ప్రత్తిపాడు సెబ్ స్టేషన్ పరిధిలో గల కిర్లంపూడి మండలంలో గెద్దనాపల్లి, తామరాడ గ్రామాల్లో నాటు సారాయి స్థావరాలు, అమ్మకందారులపై విస్తృతంగా దాడులు చేసారు. గెద్దానపల్లి గ్రామంలో నాటు సారాయి తయారీ సిద్ధంగా ఉంచిన 100 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 10 లీ. నాటు సారా స్వాధీనం చేసుకుని గెద్దనాపల్లి గ్రామానికి చెందిన సుందరపల్లి శ్రీను అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసారు. తామరాడ గ్రామంలో పాత సారాయి కేసులో పరారీ ముద్దాయిగా ఉన్న చక్రవర్తుల గోపాలస్వామి అలియాస్ వీరబాబును అరెస్టు చేసారు. గంజాయి నిర్మూలనకు పరివర్తన 2.0పై గ్రామ ప్రజల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ దాడుల్లో పరివర్తన కార్యక్రమంలో డీటీఫ్ సెబ్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు, సిబ్బంది స్థానిక ప్రత్తిపాడు సెబ్ సబ్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణార్జున, కానిస్టేబుల్స్ దొరబాబు, ఎ. రాజు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?

విశాలాంధ్ర - జగ్గంపేట : వరి పంటలు ఎండి పోతున్నా పట్టించుకోరా అని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగ్గంపేట నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని మహాయజ్ఞంలా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా 689వ రోజు జగ్గంపేట మండలం మన్యంవారిపాలెంలో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. రైతులు తమ పొలాల్లోకి తీసుకుని వెళ్లి స్వయంగా వారి కష్టాల్ని చూపించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంట ఈనకపోవడమే కాక నేలంతా బీటలు వారిపోయాయన్నారు. రైతులంతా ఇప్పటికే పుష్కర కాలవ ద్వారా నీరు వస్తుందని నమ్మకంతో ఇంట్లో భార్య పిల్లల నగలు తాకట్టు పెట్టి మరీ యధావిధిగా పంటలు వేసి సుమారు ఎకరానికి 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టారన్నారు. కొంత కాలం క్రితం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు జిల్లా కలెక్టరు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన కొంత సమయానికే పైపులు లీకై నీరు ఆగిపోయిందన్నారు. ఈ పంట నష్టానికి కారణం ప్రభుత్వమే కాబట్టి రేపు సోమవారం జగ్గంపేట మండల తాహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో ధర్నా నిర్వహిస్తామన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు, జనసైనికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.